
కీర్తనలు

# బాబా భక్తి గీతాలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని ఇంటర్నెట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. సేకరణ కర్త పేరు మాకు తెలియరాలేదు, అయినా వారు మంచి సేవ చేసారు కావున ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. దీనిద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంథాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
2) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
3) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో ఇంటర్నెట్ నుంచి సేకరించి ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.


Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org


Facebook: www.facebook.com/freegurukul Helpline/WhatsApp: 9042020123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

# శ్రీషిర్డీ సాయిబాబా భక్తి గీతాలు



# శ్రీ సాయినాథుని ఏకాదశసూత్రములు

1] షిర్డీ ప్రవేశము సర్వదుఃఖ పరిహారము

2] ఈ భౌతిక దేహానంతరము కూడా నేనప్రమత్తుడనే.

3] సమాధిలో నుండియే నా మానుష శరీరము మాట్లాడును

4] నా సమాధి నుండియే నేను సర్వకార్యములు నిర్వహింతును.

5] నా భక్తులకు రక్షణ నా సమాధి నుండియే లభించును.

6] అర్హులైననేమి నిరుపేదలైననేమి ద్వారకామాయి ప్రవేశించగనే సర్వసౌభాగ్యములు పొందగలరు.

7] నన్ను ఆశ్రయించి నా శరణుజొచ్చిన వారిని రక్షించుటయే నా కర్తవ్యము,

8] నాయందెవరికి దృష్టియో వారియందే నా కటాక్షము.

9] మీ భారములు నాపై వేయుడు. నేను భరించెదను,

10] నా సహాయముగాని, నా సలహాగాని కోరిన భక్తులకు అది తక్షణమే లభించుచుండును.

11] నా భక్తుల ఇంట "లేమి" అనుదానికి తావులేదు.

# శ్రీ సాయిబాబా భక్తి గీతాలు

## కోరి కోరి చేశాము

ప) కోరికోరి చేసాము కోటి నామజపము
సాయినామ జపము సాయిరాం సాయిరాం.... ॥కోరి

చ 1) నిరతము నీనామ జపముతోనే
కొండంత మనసుతో నిండెనే భక్తితో
రేయయినా పగలయినా ఎన్నడయినా వీడక 2
సాయినామ జపము చేసేము
సాయీరాం సాయీరాం 2

చ 2) సత్యము నీవని నిత్యము నీవని
సత్యానిత్యముల రూపము నీవని
సతతము వీడక నిరతము మరువక 2
సాయినామ జపము చేసేము
సాయిరాం సాయిరాం 2

## కరుణించరావా

ప) కరుణించరావా కనికరించగలేవా
షిరిడీ పురాధీశ సాయి మహాదేవా 2

చ 1) కోరి నిన్నే కొలిచితి సాయీ
మదిని నిన్నే తలచితి సాయీ 2
శరణు నిన్నే వేడితి సాయీ "
చరణములను చేరితి సాయీ "

చ 2) దారి చూపగ రావసాయి దరిచేర్చగా రాదసాయి 2

దైవము నీవే సాయి దోషములెంచకు సాయీ 2

## ప్రేమలో

ప) ప్రేమలో ఉంటాడు భగవంతుడు
మానవసేవలో ఉంటాడు భగవంతుడు 2 ॥ప్రేమ

చ 1) మనసులో ఉంటాడు భగవంతుడు
మనిషిని మనిషిగా చూసే
మనసులో ఉంటాడు భగవంతుడు
త్యాగనిరతిలో శాంతి సహనముల
శిఖరాల ఉంటాడు భగవంతుడు 2 ॥ప్రేమ

చ 2) సాయినామమే నిరత గానమున
సాయిధ్యానమే చిద్విలాసముగా
జీవిత పదముల గడిపే జీవుల 2
పృథిలో ఉంటాడు భగవంతుడు ॥ప్రేమ

## శ్రీ సాయి

ప) శ్రీసాయి జయసాయి జయ జయ సాయి 3

చ 1) రేయనక పగలనక నీ సేవ చేసేము
నిరతమ్ము నీనామ గానమే చేసేము
నీపాద సన్నిధిని పడికాపు కాసేము
శ్రీకటాక్షమ్ముకై వేకన్నుల చూసేము ॥శ్రీ

చ 2) కన్నీటి ధారతో పాదాలు కడిగేము
ప్రేమాంబరాలతో నిష్టగా తుడిచేము

హృదయ కుసుమాలతో నీపూజ చేసేము
తనువును మనసును నీకు అర్పించేము 2 ॥శ్రీ

## నమ్మ్రముర

ప) నమ్మ్రముర మది నమ్మ్రముర
సాయి నామమే శిరసావమని ॥నమ్మ

చ 1) విశ్వమంతా విశ్వేశ్వరుడై
సకల చరాచర ప్రాణము తానై 2
సృష్టి స్థితిలయకారుడు తానై 2
ఈ జగమంత నిండియున్నాడని ॥నమ్మ

చ 2) ముగ్గురు మూర్తుల రూపమని
శిరిడీపురమే ముక్తిధామమని 2
గంగ యమునల సంగమ స్థలమే
సాయినాధునికి దివ్యసన్నిధి ॥నమ్మ

## షిర్డీ పురమున

ప) డు : షిరిడీ పురమున వెలసిన తండ్రి సద్గురునాధా 2
ఆ హృదయ మందిరము నీ ఆలయము సాయినాధా "
బ : సద్గురునాధా సాయినాదా 2

చ 1) పాపుల బ్రోవగ నిలిచియున్న మా దేవుడవూ నీవే 2
తన్మయత్వమును తెలిపిన తండ్రివి నీవే ॥షిరి

చ 2) నీవే నేనట నేనే నీవట నీకూ నాకు భేదం లేదట 2
అఖిల మంతయు నిండియున్న పరమాత్మవు నీవయ్యా

భ) సద్గురునాథా సాయినాథా 2

చ 3) జీవులయందు నిండియున్న మా దేవుడవు నీవే 2
ఆత్మ తత్వమును తెలిపిన పరమాత్మవు నీవే " ॥షి

## మనసా

ప) మనసా ఓ.... మనసా 2
మనసా నీకిది తెలుసా "
సాయినామం మరణమే ముక్తికి మార్గమ్మని 2 ॥మన

చ 1) పరుగులాపి ఆత్మరూపుని పలుకరించవే
ఉరకలాపి మాయా మోహము విడనాడవే
మాయా మోహము విడనాడి ఆత్మరూపము పలుకరించి 2
వింత వింత జిలుగు వెలుగులు కానరావే 2
కానంగరావే ॥మన

చ 2) తగవులాపి తత్వమందున తొంగిచూడవే
కల్లాలాపి కాకిబ్రతుకు విడనాడి తత్వమందున తొంగిచూచి2
కర్మ ఎదుట తనువు వదలి తూలరావే
తూలంగరావే ॥మన